10.12_Thur-Tharanam 1-8.qxd  09-12-2023  08:16  Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం డిసెంబరు 10,2023
శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - శరదృతువుకార్తీక మాసం - బహళ పక్షం
తిథి:త్రయోదశి తె5.32 వరకువారం:ఆదివారం (భానువాసరే)నక్షత్రం:స్వాతి ఉ10.41 వరకు యోగం:అతిగండ రా10 18 వరకుకరణం:గరజి సా5.17 వరకు తదుపరి వణిజ తె5.32 వరకువర్జ్యం:సా4.30 -6.09దుర్ముహూర్తము:సా3.54 - 4.38అమృతకాలం:రా2.28 - 4.08రాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08  సంచిక : 87  వైఎస్ఆర్/కడప  ఆదివారం10 డిసెంబర్ 2023  ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి  పేజీలు :08  వెల: రూ. 4.00

Vol : 08  Issue : 87  YSR/KADAPA  Sunday, 10 December 2023  Editor. Neelam .Anjaneya Reddy  Pages:08  Rs. 4.00

# అమెరికన్ కన్సల్టెన్సీ సర్వే: ప్రధాని మోదీ పై కీలక విషయం వెల్లడి..!

ఢిల్లీ: డిసెంబర్ 09 (తరణం బ్యూరో) ప్రధానిగా రెండో టర్మ్ చివరి దశకు వచ్చినా మోదీ చరిష్మా చెక్కు చెదరడం లేదు. ఇప్పటికీ భారత్‌లో మోదీని ప్రధానిగా 76 శాతం మంది ఆమోదిస్తున్నారని ఓ సర్వేలో తేలింది.ప్రపంచంలోని పలు అగ్ర దేశాల ప్రధానుల్లోకెల్లా మోదీ యాక్సెప్టెన్సీ రేటు అత్యధికంగా ఉండటం విశేషం.అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ చేసిన గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్ ట్రాకర్ సర్వేలో మోదీ ఇప్పటికీ నెంబర్ వన్ అని తేలింది. అయితే దేశంలో 18 శాతం మంది మాత్రం మోదీ ప్రధానిగా ఉండటాన్నివ్యతిరేకించగా 6 శాతం మంది ఎలాంటి అభిప్రాయం చెప్పలేమన్నారు.మోదీ తర్వాత మెక్సికో ప్రెసిడెంట్ ఆండ్రెస్ మ్యాన్యువెల్ లోపెజ్ ఆ దేశంలో 66 శాతం మంది ప్రజల ఆమోదంతో రెండో స్థానంలో నిలిచారు. 58 శాతం మంది ఆమోదంతో స్విస్ ప్రెసిడెంట్ అలెయిన్ బెర్సెట్ మూడవ స్థానంలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 37 శాతం, కెనడియన్ పీఎమ్ జస్టిన్ ట్రూడో 31 శాతం, యూకే పీఎమ్ రిషిసునాక్ 25 శాతం, ఫ్రాన్స్ అధ్యకక్షుడు మార్కన్‌కు24 శాతం ఆమోదం లభించింది. గతంలోనూ మార్నింగ్ కన్సల్ట్ చేసిన సర్వేల్లో మోదీ ప్రపంచంలోని దేశాధినేతల్లో టాప్‌లో నిలిచారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ విజయఢంకా మోగించిన తర్వాత వెల్లడైన ఈ సర్వే ఆ పార్టీకి పెద్ద



పాజిటివ్ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ మోదీ నేతృత్వంలోని ఎన్డీఏదే హవా అని పొలిటికల్ పండిట్స్ అభిప్రాయపడుతున్నారు.

# చంద్రబాబు బెయిలు రద్దు కేసు విచారణ జనవరి 19కి వాయిదా



దిల్లీ: డిసెంబర్ 09 (తరణం బ్యూరో) స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిలు మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నవంబరు 20న ఇచ్చిన తీర్పును రద్దుచేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలుచేసిన కేసుపై విచారణను సుప్రీంకోర్టు జనవరి 19కి వాయిదా వేసింది శుక్రవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్రలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. విచారణ ప్రారంభమైన వెంటనే ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ జోక్యం చేసుకుంటూ గత నెల 28న ఈ కేసు విచారణకు వచ్చినప్పుడు 17ఎ కేసులో తీర్పు వచ్చేవరకు దీనిపై వేచిచూడాలని చెప్పడంతో పాటు, నోటీసులు జారీచేసినట్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ప్రతివాదులు ఈ కేసులో కౌంటరు దాఖలు చేయలేదని చెప్పారు. అప్పుడు చంద్రబాబు తరఫున హాజరైన సీనియర్ అడ్వొకేట్ హరీశ్‌సాల్వే జోక్యం చేసుకుంటూ మీరు తీర్పు వెలువరించేటట్లయితే ఈ కేసు తదుపరి విచారణను జనవరిలో ఏదో ఒక రోజుకు వాయిదా వేయాలని, లేదంటే తాము వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నామని ధర్మాసనానికి విన్నవించారు. తాము కౌంటరు దాఖలుచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దాంతో న్యాయమూర్తి జస్టిస్ బేలా ఎం.త్రివేది కౌంటర్ దాఖలు చేయడానికి అనుమతిస్తూ తదుపరి విచారణను జనవరి 19కి వాయిదా వేశారు.

# ఢిల్లీలో మరింత దిగజారిన గాలి నాణ్యత



ఢిల్లీ-డిసెంబర్ 09 (తరణం బ్యూరో) ఎన్‌సీఆర్‌లో గత నెల రోజులుగా కాలుష్య తీవ్రత కొనసాగుతోంది. దీపావళికి ముందు కురిసిన వర్షంతో ఇక్కడి జనం కాస్త ఊపిరి పీల్చుకున్నప్పటికీ, దీపావళి నుండి కాలుష్యం 'అతి పేలవమైన' స్థాయికి చేరడంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుక్రవారం కూడా ఢిల్లీలో గాలి నాణ్యత సూచి(ఏక్యూఐ) 300 కంటే ఎక్కువగా ఉంది. అంటే అతి పేలవమైన కేటగిరీలో ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సీపీసీబీ)తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత స్థాయి 360 దాటింది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 350, ఆర్‌కె పురంలో 325, పంజాబీ బాగ్‌లో 332, ఐటీవోలో 328గా ఉంది. శనివారం నుంచి గాలి వేగం పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ ఏక్యూఐ శుక్రవారం 324గా ఉంది.ప్రస్తుతం ఢిల్లీలో గాలి వేగం తక్కువగా ఉంది. పగటిపూట గాలి వేగం సాధారణంగా గంటకు పది కిలోమీటర్ల కంటే తక్కువగానే ఉంటుంది. అందుకే ఇక్కడి గాలిలో కాలుష్య కణాలు ఎక్కువ కాలం ఉంటాయి. శనివారం, ఆదివారాల్లో ఢిల్లీవాసులు ప్రాణాంతక కాలుష్యం నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలో గాలి వేగం గంటకు 12 నుంచి 16 కిలోమీటర్లు ఉండవచ్చు. బలమైన గాలి ప్రభావం కారణంగా కాలుష్యం తగ్గే అవకాశాలున్నాయి. శుక్రవారం ఆకాశం నిర్మలంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే ఒక డిగ్రీ ఎక్కువగా 25.7 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. శనివారం కూడా ఉదయం తెలికపాటి పొగమంచు, పగటిపూట నిర్మలమైన ఆకాశం ఉండనుంది. గరిష్ట ఉష్ణోగ్రత 25, కనిష్ట ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్‌గా ఉండవచ్చు. శని, ఆదివారాల్లో ఈదురు గాలులు వీస్తాయని, కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా తగ్గే అవకాశం ఉన్నందున ఉదయం, సాయంత్రం వేళల్లో చలి పెరుగుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# ఉత్తరాది రాష్ట్రాలది గోముద్ర!: డీఎంకే ఎంపీ వ్యాఖ్యలపై గవర్నర్ తమిళిసై స్పందన



అహ్మదాబాద్: డిసెంబర్ 09 (తరణం బ్యూరో) ఉత్తరాది రాష్ట్రాలు 'గోమూత్రాని'కి నిదర్శనం కాదని, వాటిది 'గోముద్ర' అని తెలంగాణ గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. అవి పవిత్ర గోమాతకు చిహ్నమని తెలిపారు. డీఎంకే ఎంపీ డి.ఎన్.వి.సెంథిల్ కుమార్ ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఉద్దేశించి ఆమె ఈ మేరకు స్పందించారు. శుక్రవారం తమిళిసై.. అహ్మదాబాద్‌లో గుజరాత్ విశ్వవిద్యాలయం, ఇండియా థింక్ కౌన్సిల్ నిర్వహించిన 'కల్చరల్ ఎకానమీ సమ్మిట్'ను ఉద్దేశించి ప్రసంగించారు.గోమూత్ర రాష్ట్రాల్లోనే భాజపా గెలుస్తుందంటూ సెంథిల్ కుమార్ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ తరహా ప్రకటనలు దురదృష్టకరమని తమిళిసై పేర్కొన్నారు. "నేను తమిళనాడు నుంచే వచ్చాను. ఈ మధ్య ఉత్తర-దక్షిణ విభజనను తీసుకురావడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు.అందుకే నేను ఇలా చెప్పాల్సి వస్తోంది. మా రాష్ట్రానికి చెందిన ఒక ఎంపీ.. ఉత్తరాది రాష్ట్రాలను గోమూత్ర రాష్ట్రాలని వ్యాఖ్యానించడంపై నేను బాధపడుతున్నా. ఉత్తర-దక్షిణ విభజన ఉండకూడదు.పరస్పరం గౌరవించుకోవాలి. పూర్వం తమిళనాడులో ప్రజలు దేవుడి ముందు ఒక హుండీ ఉంచేవారు. అందులో నిత్యం డబ్బు సమర్పించేవారు. అలా పొదుపు చేసుకున్న సొమ్ముతో..జీవితంలో కనీసం ఒక్కసారైనా కాశీయాత్ర (నేటి వారణాసి) చేయాలనుకునేవారు" అని తెలిపారు. తమిళనాడు ప్రజలు తమ రాష్ట్రంలోని రామేశ్వరం ఆలయాన్ని, ఉత్తరాదిన ఉన్న కాశీని వేర్వేరుగా చూడరని చెప్పారు. "కాశీని సందర్శించేవారు తమ తీర్థయాత్రను సంపూర్ణం చేసుకోవడానికి రామేశ్వరం కూడా వస్తారు. అలాగే రామేశ్వరం వచ్చినవారు.. కాశీని కూడా సందర్శిస్తారు" అని పేర్కొన్నారు.

# వెడ్ ఇన్ ఇండియా.. మీరే ప్రారంభించాలి

## పారిశ్రామిక కుటుంబాలకు ప్రధాని మోదీ సూచనదేశ ఆర్థికవ్యవస్థకు మేలు చేస్తుందని వ్యాఖ్య



దేహ్రాదూన్: డిసెంబర్ 09 (తరణం బ్యూరో) భారతీయ యువ జంటలకు ప్రధాని మోదీ కీలక సూచన చేశారు.యువ జంటలు ఉత్తరాఖండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ సంప్రదాయాన్ని దేశంలోని సంపన్నులైన పారిశ్రామిక కుటుంబాలవారు ప్రారంభించాలని కోరారు. ఉత్తరాఖండ్‌లో శుక్రవారం పెట్టుబడిదారుల సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేకిన్ ఇండియా తరహాలో దేశంలో 'వెడ్ ఇన్ ఇండియా' ప్రారంభం కావాలి. పెళ్లి చేసుకునే జంటలను దేవుడు కలుపుతాడని భారత్‌లో విశ్వసిస్తారు. దేశంలోని పారిశ్రామికవేత్తలు తమ ఇంట్లో జరిగే ఒక వివాహానికైనా డెస్టినేషన్ వెడ్డింగ్‌కు దేవభూమిగా పేర్కొనే ఉత్తరాఖండ్‌ను వేదికగా ఎంచుకోవాలి. ఇదే తరహాలో దేశంలోని ప్రముఖ ప్రదేశాల్లో వివాహాలు జరిగితే.. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలం చేకూరుతుంది. స్థానిక ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు. 'మూడోసారి ప్రధాని పదవిని చేపడతా'ఈ సందర్భంగా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భాజపా విజయం సాధించి మూడో సారి ప్రధాని పదవి చేపడతానని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. "నేను మూడో సారి ప్రధాని పదవి చేపట్టాక.. రాబోయే కొన్నేళ్లలో భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. ప్రస్తుతం దేశంలో విధానపరమైన పాలనను మీరు చూస్తున్నారు. భారత్ ఆకాంక్షలు నెరవేరాలంటే.. సుస్థిర ప్రభుత్వం అవసరం. దేశంలో రాజకీయ స్థిరత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం" అని ప్రధాని మోదీ తెలిపారు.'ప్రతి రూపాయి వసూలు చేస్తాం'ప్రజల నుంచి ప్రతిపక్ష నేతలు దోచిన ప్రతి రూపాయి వెనక్కు రావాల్సిందేనని ఇది 'మోదీ హామీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పేర్కొన్నారు. అలాగే ఝార్ ఖండ్ కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుతో సంబంధం ఉందన్న ఓ వ్యాపార సంస్థకు చెందిన వివిధ కార్యాలయాల నుంచి రూ.200 కోట్లను ఆదాయపన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కథనాన్ని మోదీ తన పోస్టుకు జత చేశారు.

# సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులకు రైల్వే మంత్రి శంకుస్థాపన

విశాఖపట్నం : డిసెంబర్ 09 (తరణం బ్యూరో)సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టింది.అభివృద్ధి పనుల ప్రారంభం సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని చెప్పారు. 'త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్ళు పట్టాలెక్కనున్నాయి. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోంది. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడొద్దు. ఏపీలో రైల్వేల అభివృద్ధి కోసం 8వేల 406కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. భూ కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోంది. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయి. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయి'అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్ డే

## జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప డిసెంబర్ 9 (క్రైమ్ రిపోర్టర్) పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు.జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు , ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.

సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# నిరుపేదలకు పెన్షన్ల పంపిణీ

## - నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్



ఒంటిమిట్ట డిసెంబర్ 09 తరణం విలేఖరి నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో సంతోషం ఉంటుందని, నిరుపేదల జీవితాలు తమకు తెలుసని, నిరుపేదలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్ అన్నారు. ఆయన శనివారం ఒంటిమిట్ట మండలం మలకాటుపల్లి క్రాస్ వద్ద ఉన్న నూరుల్లా ఇస్లాం ట్రస్టులో పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితోపాటు బియ్యం, కూరగాయలు, ఆయుర్వేద మందుల పంపిణీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అల్లా దయవల్ల తమకు వచ్చిన ఆదాయంలో తమ వంతు సహాయంగా నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని చేస్తున్నామని అన్నారు. రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల నుండి నిరుపేదలు ఆర్థిక సహాయాన్ని త్వరగా వారికి ప్రతి నెల రెండవ శనివారం పెన్షన్ రూపంలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలను, అనాగలను ఆదుకోవడం తమకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందించడం వల్ల చిరస్థాయిగా జీవితాంతం వారి గుండెల్లో నిలువ ఉంటామని అన్నారు. చేసిన సహాయాన్ని ఎవరూ మర్చిపోలేరని, ప్రతి ఒక్కరూ తమ స్తోమతకు తగిన విధంగా, తమ వంతు బాధ్యతగా సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎవరైతే పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారో అవే తమ జీవితంలో గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విలాసాలకు పోయి అనేక వేల రూపాయలు వృధాగా ఖర్చు చేస్తూ ఉంటారని, అలాకాకుండా ఉన్నదానిలో నిరుపేదలకు అభాగ్యులకు సహాయ సహకారాలు అందించడం వల్ల వారి జీవితాలలో వెలుగులు నింపిన వారైతారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో తమ వంతు కృషి చేయాలని సూచించారు.

# సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## వినతిపత్రం ఇచ్చిన ఉపాధ్యాయులు



లక్కిరెడ్డిపల్లి, డిసెంబర్ 9 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక,జడ్పి ఉన్నత పాఠశాలల ఆవరణంలోని ప్రహరీ గోడ,టాయిలెట్స్ ను జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అధికారులు తొలగించనున్నారు.అయితే 287 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో టీవీ,కంప్యూటర్ సహా ఇతర విలువైన వస్తువులు ఉన్న కారణంగా ప్రహరీ గోడ లేకపోతే వాటిని రక్షించడం కష్టమని, అందుకోసం తొలుత బాత్రూములు,ప్రహరీ గోడను నిర్మించి ఆ తర్వాత ప్రస్తుతం ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని లేదా త్వరితి గతిన విస్తరణ పనులు పూర్తి చేయాలంటూ ఉపధ్యాయులు వేంకటేశ్వర్లు, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, రెడ్డెన్న,స్కూల్ కమిటీ సభ్యులు ముబారక్, రవిశంకర్,ఖాన్ బాషాలతో కలిసి శనివారం ఉదయం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కాగా సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# వైభవంగా శ్రీశ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ 31వ తిరుమల మహా పాదయాత్ర

## భక్తులకు అల్పాహార విందును ఏర్పాటు చేసిన శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి





రాజంపేట. డిసెంబర్. 9 (తరణం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం హస్తవరం చెర్లోపల్లి కోదండ రామాలయం నుంచి శ్రీశ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన తిరుమల మహా పాదయాత్ర శనివారం అంగరంగ వైభవంగా సాగింది. పాదయాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి చెర్లోపల్లి కోదండరామస్వామి ఆలయంలో సీతామహాలక్ష్మి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో కలియుగం శ్రీ వెంకటేశ్వర స్వామి మాలాదరణ ధరించారు. శనివారం తెల్లవారుజామున పద కవితా పితామహుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అన్నమయ్య తిరుమలకు నడిచి వెళ్లిన మార్గాన తిరుమలకు వెళ్లేందుకు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలుదేరిన పాదయాత్ర నిర్వాహకులు భానుమూర్తి స్వామికి ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఘన స్వాగతం పలికారు. గోవింద మాల ధరించిన పాదయాత్ర భక్తులకు రాజంపేట మండలం ఊటుకూరు సమీపంలోని అశోక గార్డెన్స్ కళ్యాణ్ మండపంలో అల్పాహార విందును ఏర్పాటు చేసి పాదయాత్ర భక్తులకు స్వయంగా వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడి.

## :- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



కడప డిసెంబర్ 9 (తరణం విలేకరి) పట్టణంలోని ఎస్పీ జూనియర్ కళాశాలలో పార్టీ విస్తృత సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాది అన్నారు. విభజన చట్టం లో స్పష్టంగా రాష్ట్రానికి కడప ఉక్కును చట్టబద్ధంగా కేటాయించినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం కడప ఉక్కును ఏర్పాటు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాది అన్నారు.కడప ఉక్కు ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అన్నారు. విద్యార్థి,యువతకు సంజీవని లాంటిదన్నారు. ఉద్యోగ ఉపాధి పరిశ్రమ కడప ఉక్కు ద్వారానే ఇక్కడి యువతకు సాధ్యం అన్నారు.పార్లమెంటు సాక్షిగా నిస్సిగ్గుగా కడప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాధ్యం కాదని కేంద్రం చెప్పడం ఘోరం అన్నారు.కానీ పార్లమెంటులో మన ఎంపి లు దీని పై ఖండించకపోవడం మరింత దారుణం అన్నారు.రాష్ట్రంలోని వైఎస్ఆర్సీపీ,టీడీపీ పార్టీలు కడప ఉక్కు పై స్పష్టమైన వైఖరి తెలపాలి అన్నారు. అలా కాకుండా ఓటు బ్యాంకు రాజకీయంగా కడప ఉక్కును వాడుకుంటే మాత్రం ఇక్కడి ప్రజలలో చరిత్రహీనులుగా నిలిచిపోతారన్నారు. పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీయాలి అన్నారు.కడప ఉక్కు కోసం ఎంపి లు రాజీనామా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు బి.మనోహర్ గారు, నూతన సీపీఎం పార్టీ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన పట్టణ పార్టీ కమిటీ ఎన్నిక:- పార్టీ పట్టణ కార్యదర్శి గోపాలదాస్.ఏసుదాస్, దాసరి.విజయ్ కుమార్, ఏ.వినయ్ కుమార్, భాగ్యమ్మ గారు నరేంద్ర, హుస్సేన్ వలి లను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి పార్టీ సభ్యులు, దివాకర్ ,కమల్ భాష ఆదాము , ప్రభాకర్ ,దస్తగిరి, హాజీ వలి, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ పుట్టినరోజును ఘనంగానిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



కడప, చిన్న చౌక్, డిసెంబరు -09-(తరణం విలేఖరి)-కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీఅధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ పుట్టినరోజును శనివారం కడపలోని జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో జిల్లాఅధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్నుద్దేశించి జిల్లాఅధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక లౌకిక సామ్యవాదపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి సోనియాగాంధీ 21 సంవత్సరాలు అధ్యక్షతవహించడం గర్వకారణం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, శాంతి దూత నెహ్రూ, విప్లవనేత నేతాజీ, ఉక్కుమనిషి పటేల్, ఉక్కుమహిళ ఇందిరమ్మ, రైతునేత సంజీవరెడ్డి లాంటి నాయకులు అధిరోహించిన పదవి కాంగ్రెస్ అధ్యక్ష పదవి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ 1999 నుంచి 2019 వరకు 6 పర్యాయాలు పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికయ్యారన్నారు. యుపిఏ చైర్పర్సన్ గా, నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్పర్సన్ గా క్రియాశీలకపాత్ర వహించారన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం, విద్యాహక్కు చట్టం, సమాచారహక్కు చట్టం, ఆహారభద్రత చట్టం, సోనియాగాంధీ మానస పథకాలు అన్నారు. సోనియా గాంధీ కృషివలనే ఐక్యరాజ్యసమితి మహాత్మాగాంధీ పుట్టినరోజైన అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. త్యాగానికి మరోపేరు సోనియమ్మ అన్నారు. 2004 నుండి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి పదవిని అధిష్టించే అవకాశం వచ్చినప్పటికి తీసుకోలేదన్నారు. ఆమె భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలురలో ఒకరుగా అనేకసార్లు ఫోర్బ్స్, మ్యాగజైన్ టైం, న్యూస్టేట్స్మన్ పత్రికలచే ఎంపిక చేయబడిందన్నారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి , పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి కార్యదర్శి చీకటి చార్లెస్, పత్తిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ మహమ్మద్ అలీఖాన్, మల్లెం విజయభాస్కర్, జిల్లా మహిళా సేవాదళ్ మాజీ అధ్యక్షురాలు షేక్ గౌసియా, నాగరాణి, లావణ్య ,గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, అబ్దుల్ రసూల్, మామిళ్ళ బాబు, మామిళ్ళ నరసింహులు, చెప్పలి పుల్లయ్య, నరసింహారెడ్డి, అమీర్ భాష ,సతీష్ కుమార్, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ - 2 నోటిఫికేషన్ తో పాటు అన్ని శాఖల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

## మదనపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ.



మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :(గ్రూప్ - 2 నోటిఫికేషన్ తో రాష్ట్రంలో యువతను మరోసారి మోసం చేశారని మదనపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు. శనివారం మదనపల్లి పట్టణం రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాష్ట్ర తెలుగుయువత పిలుపు మేరకు ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోస పూరిత వాగ్దానాలలో భాగంగా ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తు యువత, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మిస్తు, ఎన్నికల ప్రచారంలో అడ్డగోలు హామీలిచ్చి అధికార పీఠం ఎక్కగానే హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాలికొదిలే శారన్నారు. మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మళ్ళీ మోసం చేయడానికి మళ్ళీ సిద్దపడ్డారని విమర్శలు సంధించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ భావజాన్, ప్రణయ్ రాయల్, శివ కృష్ణ , శ్రీరాములు, లలిత్, నాని మరియు తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# తరతరాలుగా మోసపోతున్న రాయలసీమ రత్నాలసీమకై ఉద్యమిస్తాం

**-రాయలసీమ రాష్ట్రమే మానినాదం.**
**-ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో జిల్లావ్యాప్తంగా 13 ప్రాంతాల్లో జండా ఆవిష్కరణలు**
**-రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి పిలుపు.**



కడప, చిన్న చౌక్, డిసెంబరు -09-(తరణం విలేఖరి)-తరతరాలుగా మోసపోతున్న రాయలసీమను రతనాలసీమగా మార్చుటకోసం అందరం ఏకంకావాలని, రాయలసీమ రాష్ట్రానికై ఉద్యమించాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకార్యదర్శి ఎన్ రవి శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంవద్ద జెండా ఆవిష్కరించిన సందర్భంగా రవిశంకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తరతరాలుగా రాయలసీమను మనపాలకులు మోసంచేస్తున్నారని, రాయలసీమ సంపదను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాజేస్తున్నారని ఆయన అన్నారు. రతనాల రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాయలసీమలో ఆత్మహత్యలు ఆపాలని రాయలసీమలో వలసలు, రాయలసీమలో నిరుద్యోగం, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతో 2016 డిసెంబర్ 9వ తేదీన రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ కడపపట్టణంలో స్థాపించటం జరిగిందని ఆయన అన్నారు. నేటివరకు రాయలసీమ అనేకపోరాటాలతో ముందుకు పోతూనే ఉన్నదని, రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని 360 రోజులు కోటిరెడ్డి సాక్షిగా నిరాహార దీక్షలు చేశామని, సత్యసాయిజిల్లాలో 150 రోజులపాటు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాలను ఇక్కడ నుండి పక్కకు మార్చాలని కోరుతూ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో పోరాటంచేసి సాధించామని అదేవిధంగా అనంతపురంజిల్లాలో ప్రాజెక్టులను పూర్తిచేయాలని భైరవతిప్ప నుండి అనంతపురానికి పాదయాత్ర నిర్వహించామని, ఉమ్మడి అనంతపురంజిల్లాలో పేదలకు ఇండ్లస్థలాలపై ఉద్యమించామని కొన్నిసాధించామని, కడపజిల్లాలో అనేకప్రాంతాల్లో స్థానిక సమస్యలపై పోరాటాలు చేశామని ఆయన తెలియజేశారు. రాబోయే సంవత్సరకాలంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని, జరగబోయే ఎన్నికల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మతోన్మాద పార్టీకి వ్యతిరేకంగా రాష్ట్రంలో పనిచేస్తామని, రాయలసీమ అభివృద్ధికై రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకుపోతామని ఆయన తెలియజేశారు. రాయలసీమ రాష్ట్రంగా ఏర్పాటుకై ఉద్యమించాలని ఆయన రాయలసీమ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, జిల్లానాయకులు ఇమామ్ ఖాసీం, ప్రసాద్, వెంకటసుబ్బయ్య, షరీఫ్, సిద్ధిరామయ్య, నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు తస్లీమ్, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, రమేష్, ప్రసాద్, ఖాసీం నాయకులు రవి కరీమున్ చాంద్ బేగం హరిబాబు రమ్మి నాయుడు, చిన్నోడు, రాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, సరుకులు కొలతల్లో తేడా ఉంటే కఠిన చర్యలు...

**ఎమ్మెల్యే వరప్రసాద్ రావు**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ**



నెల్లూరు డిసెంబర్ 9(తరణం బ్యూరో )వరద బాధితులకు అందించే బియ్యం,సరకుల కొలతల్లో తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ స్పష్టం చేశారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో వరద బాధితులకు బియ్యం,సరకులు అందజేశారు.కొలతల్లో తేడా రావడంతో వారు సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తుఫాను కారణంగా నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది...ప్రతి కుటుంబానికి 25కేజీల బియ్యం, కందిపప్పు,నూనె,ఉల్లిపాయలు,ఉర్లగడ్డలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ క్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలోని సనత్ నగర్ ప్రాంతంలో బాధితులకు శనివారం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ చేతులమీదుగా బియ్యం,సరకులు అందజేశారు.పంపిణీకి ముందు ఎమ్మెల్యే బియ్యం,కందిపప్పు తూకాలు వేయించారు.బియ్యంలో మూడు కిలోలు,కందిపప్పులో 250గ్రాముల తక్కువ ఉండడాన్ని గుర్తించారు.దీంతో వరప్రసాద్ రావు,దేవసేనమ్మలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అందించే వస్తువుల్లో చేతివాట ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నించారు.సచివాలయంలో అంతమంది సిబ్బంది ఉంటే అందరూ ఇక్కడకు ఎందుకు రాలేదని దేవసేనమ్మ అసహనం వ్యక్తం చేశారు.ఇబ్బందులు పడతారని హెచ్చరించారు.అనంతరం పేదలకు బియ్యం,సరకులు వారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ...సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో ఆదుకుంటున్నారని,ప్రజాప్రతినిధులను దగ్గర పెట్టుకుని పంపిణీ చేయాలని సూచించారు. తాగునీటి పైపులైను కోసం గూడూరుకు 69కోట్ల నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...నీటమునిగి అవస్దలు పడ్డవారికి సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటనే బియ్యం,కందిపప్పు,నూనె,ఉల్లిగడ్డలు అందజేయాలని ఆదేశించారని,ఆ ప్రకారం పంపిణీ జరుగుతోందన్నారు.అయితే కొలతల్లో చేతివాటం ప్రదర్శిస్తారని నేను అనుకోలేదని,ఎమ్మెల్యే గుర్తించడం జరిగిందన్నారు.సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సిబ్బంది అందరూ హాజరుకాకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఇకముందు అలా జరగకూడదని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోమిడి శ్రీనివాసులు,అజీజ్ ఖాన్,అహ్మద్ బాషా,ఆల్తాఫ్,రెవెన్యూ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధికోసమే ఆర్ సి పి ఏర్పాటు

**-ఆర్ సి పి సికె దిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్.**



కడప, చిన్న చౌక్, డిసెంబరు -09-(తరణం విలేఖరి)-వెనుకకు నెట్టివేయబడుతున్న రాయలసీమ అభివృద్ధికోసమే ఆర్సిపి ఆవిర్భవించిందని, ఆర్సిపి చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ తెలిపారు. ఆర్ సి పి ఏడవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీకే దీన్నే మండలం, ఇందిరానగర్ లో పార్టీజెండాను ఆయన ఆ ప్రాంత కార్యదర్శితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావంనుంచి రాయలసీమ అభివృద్దే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కడపజిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకోసం 360 రోజులు ఉక్కుపట్టుదలతో కోటిరెడ్డి సాక్షిగా రిలే నిరాహారదీక్షలు చేసిందని, రాయలసీమలో రాజధానిని ఏర్పాటు చేయాలని రాయలసీమ వ్యాప్తంగా బైక్ పర్యటనలు నిర్వహించి అనేకమందిని కూడగట్టి ప్రత్యక్ష ఉద్యమాలు చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. స్థానికంగా మండలంలో కొట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను భూ కబ్జాదారుల చెరనుండి కాపాడిన ఘనత ఆర్సిపి దేనని, నగరంలోని నాలుగు ప్రధాన ప్రభుత్వ లే ఔట్లలో ఇందిరానగర్ లో మాత్రమే ఎంతో అభివృద్ధిజరిగిందని దానికి మూలం ఆర్ సి పి నిరంతర పోరాటమేనని, మండలం, నగరంలోని స్థానిక సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించి అనేకవిజయాలు సాధించిందని ఆయన వివరించారు. భవిష్యత్తు రోజులలో ఆర్ సి పి రాయలసీమ అభివృద్ధి, స్థానికప్రాంత అభివృద్ధికోసం నిరంతరమైన పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజల పక్షాన పోరాడుతుందని, ఈ ఉద్యమాలలో ప్రజలు వారి వారి సమస్యల కోసం హక్కుల కోసం విరివిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గడచినకాలంలో ఆర్ సి పి ని ప్రజలు తమ సొంతపార్టీగా ఆదరించారని, ప్రజా అవసరాలకోసం నిర్వహించిన పార్టీ కార్యక్రమాలలో వారు విరివిగాపాల్గొని జయప్రదం చేశారని, సహకరించిన సంబంధిత అధికారులకు, పోలీసులకు, మీడియా మిత్రులకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ తరపున రెడ్ సెల్యూట్ తెలిపారు. కార్యక్రమంలో ముద్దులరవి, షద్రక్ రామయ్య, రమణ, సుబ్బయ్య,భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద మందులు

**- 100 రకాల వ్యాధులు నయం**
**- దాతల సహకారం కావాలంటున్న అధినేత**
**- ప్రత్యేక భవనం, యంత్రాలు ఏర్పాటు**



కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటపల్లి శివారులో ఉన్న నూరుల్లా ఇస్లాం టెస్ట్ అధినేత అబ్దుల్లా సుహాన్ ఆయుర్వేద మందుల కొరకు దాతలు సహకారం అవసరమన్నారు. శనివారం ఆయన నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ లో మాట్లాడుతూ ఆయుర్వేదం అతి పురాతనమైన వైద్యమని అన్నారు. వంద రకాల వ్యాధులు నయం చేయడానికి అవసరమైన మందులు తమ వద్ద ఉన్నాయని, అవసరమైన వారికి అందించడం జరుగుతున్నదని అన్నారు. అదనంగా మందులను తయారు చేయడానికి, వైద్య సేవలను పెంపొందించడానికి నూతన భవనమును ఏర్పాటు చేయుచున్నామని తెలిపారు. అధికంగా ఆయుర్వేద మందులను తయారు చేయడానికి నూతన యంత్రాలను ఏర్పాటు చేయుచున్నట్లు, వైద్య సేవలను మరింతగా పెంపొందించే కార్యక్రమాలు చేపదుతున్నట్లు తెలిపారు. దీనికోసం దాతల సహాయ సహకారాలు ఎంతైనా అవసరం ఉందని అన్నారు. పేదలకు వైద్యం అందించుట కొరకు దాతలు సహకరించి ముందుకు రావాలని ఆయన కోరారు. ఒకవేళ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పెట్టుబడి పెట్టినచో వచ్చిన ఆదాయంలో వారికి వారు కోరిన విధంగా వాటా అందించడం జరుగుతుందని అన్నారు. ఆయుర్వేద వైద్యము ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా వ్యాధులను నయం చేయుచున్నదని అన్నారు. చాలామంది వ్యాధిగ్రస్తులు తమ వద్దకు వచ్చి కీళ్ల నొప్పులు, తలనొప్పి, జ్వరము, జలుబు, మధుమేహము, విష పురుగులు కాటేసి వాటికి సంబంధించిన మందులను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. కండరాలకు మరియు నరములకు సంబంధించిన అనేక వ్యాధులను ఆయుర్వేద మందులు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని అన్నారు. త్వరలో నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరమును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో ఆయుర్వేద వైద్యుల సూచనల సలహా మేరకు వైద్య శిబిరం నిర్వహించే తేదీలను ప్రకటిస్తామని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కక్షలు కార్పణ్యాలకు పోకుండాకేసులు పరిష్కరించుకోవాలి...

**న్యాయమూర్తి మురళీధర్**



నెల్లూరు డిసెంబర్ 9(తరణం బ్యూరో )లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి మురళీధర్ తెలిపారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని కోర్టు భవనంలో జరిగిన లోక్ అదాలత్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు.కక్షిదారులకు పలు సూచనలు చేశారు.రెండోపట్టణ పరిధిలోని కోర్టు ప్రాంగణంలో శనివారం లోక్ అదాలత్ జరిగింది.ఈ లోక్ అదాలత్ లో కక్షిదారులు పాల్గొని పలు కేసులను పరిష్కరించుకున్నారు..ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయమూర్తి మురళీధర్ మాట్లాడుతూ...లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడంద్వారా సమయంతోపాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షలు,కార్పణ్యాలకు పోకుండా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన వివరించారు.ఈ లోక్ అదాలత్ లో న్యాయవాదులు, పోలీసులు,కక్షిదారులు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ.**



మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపించారన్నారు. తన రాజకీయ చాతుర్యంతో 2004, 2009లో జరిగిన దేశ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. అప్పట్లో బీజేపీ నాయకులు ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అర్హత సోనియాకు లేదని విమర్శలు చేయడంతో మన్మోహన్ సింగ్ ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టి గొప్ప త్యాగం చేశారని కితాబుచ్చారు. ప్రస్తుతం ఆమె తనయుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహించిన భారత్ జోడో యాత్రతో ప్రజలకు చేరువయ్యారన్నారు.2024 లో జరిగే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దిగ్విజయం సాధించడం తద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రధాని పీఠంపై కూర్చుంటారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పెద్దఎత్తున మహిళలకు చీరలు పంపిణీ చేసి సోనియా గాంధీపై తమ అభిమానాన్ని చాటుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మదనపల్లి మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, డాక్టర్ ఎస్.కే.బాషా, మహమ్మద్ అలీ, మహమ్మద్ రఫీ, శరత్ కుమార్, రెడ్డి, వై.రవి, బక్షు, సయ్యద్ బేగ్, ఈశ్వరమ్మ, రిజ్వానా, అమీర్ జాన్ లు పాల్గొన్నారు.

10.12_Thur-Tharanam 1-8.qxd 09-12-2023 08:16 Page 4



# చెన్నూరు పట్టణం లో సామాజిక సాధికార బస్సు యాత్ర బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ అధికారుల సమీక్ష

### జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్



కడప డిసెంబర్ 9 (క్రైమ్ రిపోర్టర్)బహిరంగ సభ జరిగే చెన్నూరు పట్టణం లోని కొండపేట బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేసిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, కడప రూరల్ సి.ఐ శంకర్ నాయక్, చెన్నూరు ఎస్.ఐ చిన్న పెద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు వెంటనే చేపట్టాలి..

### తిరుపతి జిల్లా అధ్యక్షుడు పంట శ్రీనివాసరెడ్డి..




నెల్లూరు డిసెంబర్ 9(తరణం బ్యూరో )తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థికసాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. సైదాపురంలోని రెవెన్యూ కార్యాలయంవద్ద పార్టీ అద్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం రహదారులు అద్వాన్నంగా ఉన్నాయంటూ నాయకులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. నిమ్మ ,బొప్పాయి, సవక ,జామ, దెబ్బతిన్న ఎకరాకు30,000 చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేయాలి. జిల్లా అధ్యక్షుడు పంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి పూల చంద్రశేఖర్,మండల అద్యక్షుడు మురారి క్రిష్ణయ్య, నాయకులు నాగభూషణం, శివ, శ్రీహరి, కృష్ణమోహన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ స్థలం పై రాజకీయ పెత్తందారులు రంగులు పులమడం మానుకోవాలి.

### లారీ ల పార్కింగ్ సమస్యను అధికారులు పరిష్కరించి వివాదానికి తెర దించాలి. బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్.




మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లారీ అసోసియేషన్ స్థలం పై రాజకీయ పెత్తందారులు రంగులు పులమడం మానుకోవాలని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ నేతల విభేదాలు కారణంగానే లారీ అసోసియేషన్ భూమి విషయంలో లారీ యాజమాన్యులకు, కార్మికులకు విఘాతం ఏర్పడిందని పేర్కొన్నారు. గత 30 ఏళ్ళ గా వందలాది కుటుంబాలు లారీ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ ద్వారా జీవిస్తున్నారని గుర్తు చేశారు. వారు వాహనాల పార్కింగ్ కోసం స్థలం కావాలని దీర్ఘకాలంగా కోరుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, అయితే దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ వారికి 1.80 ఎకరాల స్థలాన్ని అధికారులు ప్రతి పాదించడం పట్ల అభ్యంతరాలను ఖండించారు. లారీల పార్కింగ్ స్థలం కబ్జా చేయడానికే నన్న విమర్శలపై ప్రభుత్వ అధికారులే దీనికి సమాధానం చెప్పాలన్నారు. లారీ అసోసియేషన్ కు స్థలం కేటాయించే విషయంలో పారదర్శకంగా అన్ని సమస్యలను అధికారులు పరిగణలోనికి తీసుకొని వాటికి పరిష్కారం చూపాలన్నారు. అదే విధంగా ప్రజలకు రక్షణ భద్రత పైన భరోసా ఇవ్వాలన్నారు. తాము ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఎప్పుడూ ముందుంటామని ప్రకటించారు. బలహీన వర్గాలు రాజకీయం గా రాణించి నప్పుడు మాత్రమే అన్నింట ప్రాధాన్యత దక్కుతుందన్నారు. మదనపల్లి లో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం పది సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్న దానికి ఇప్పటికి సహకారం అందలేదని వాపోయారు. బిసి వర్గాలకు పెద్దపీట వేసే విధంగా త్వరలోనే బీసీ హెచ్ పి ఎస్ ను జాతీయస్థాయిలో విస్తరించనున్నామని ప్రకటించారు. అలాగే మదనపల్లె నియోజక వర్గంలో వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు తమ ఓటు ద్వారా నేతలకు గుణపాఠం చెప్పనున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ సలహాదారు లు వైవి శేఖర్ నాయుడు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సి.రామలింగయ్య, ఉమ్మడి జిల్లాల ప్రచార కార్యదర్శి ఏ. రెడ్డప్ప, మైనారిటీ డివిజన్ అధ్యక్షులు అమానుల్లా , డివిజన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, మదనపల్లె తాలూకా గౌరవ అధ్యక్షులు రమణ, మదనపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు రియాజ్, డివిజన్ గౌరవ సలహాదారులు రఘు, రాయలసీమ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మణిశంకర్, డివిజన్ ఉపాధ్యక్షులు గురుమూర్తి, తాలూకా మైనార్టీ గౌరవ సలహాదారులు మస్తాన్, మదనపల్లి గౌరవ సలహాదారులు కృష్ణప్ప, మైనార్టీ గౌరవ సలహాదారులు చాంద్ బాషా, తాలూకా యూత్ కార్యదర్శి కుమార్, మదనపల్లి ప్రచార కార్యదర్శి రాజా లు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి సాంబశివ శూలముల మహోత్సవ కరపత్రం ఆవిష్కరించిన - ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి

(అనకాపల్లి.డిసెంబర్ 08, తరణం ప్రతినిధి)స్థానిక చిన్న రాజపేట శ్రీ చౌడేశ్వరి సాంబశివ ఆలయ కమిటీ సభ్యులు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతమ్మని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలసి ఈనెల 11న జరగబోవు శ్రీ చౌడీశ్వరి సాంబశివ శూలముల మహోత్సవ కరపత్రాన్ని పార్లమెంట్ సభ్యురాలు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ శూలముల మహోత్సవ సంబరము మన అనకాపల్లిపట్టణానికి ఒక ప్రత్యేకత కలిగిన మహోత్సవ కార్యక్రమము అని ఈ సంబరం లో శివ భక్తులు తమ శరీరముల పై అనేక చోట్ల శూలములను గుచ్చుకొని శివ తాండవ నృత్యాలు చేస్తూ శివుని ఆరాధిస్తారని అలాగే ఆనాటి ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తులు ఈ సాంబశివాలయానికి విచ్చేసి శివునికి ప్రత్యేకించి పూజలు చేసి,తమ మొక్కులను చెల్లించుకుంటారని అన్నారు. ఈ శూలముల మహోత్సవ కార్యక్రమమునకు భక్తులంద రూ విచ్చేసి విజయ వంతము చేయాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కె.విష్ణుమూర్తి,పాయకరావుపేట పరిషత్ సభ్యులు ఆర్.చంద్ర రావు,సాంబశివ శూలముల కమిటీ సభ్యులు వేమన సంతోశ్,లోక నాథం కృష్ణ బాబు,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఐ.వి.కూర్మ,నాథం,సిద్దార్ద సంస్థ ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# ఓటమి భయంతోనే సీఎం జగన్ 27 యాక్ట్ జీవో జారీ

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట .డిసెంబర్. 9 (తరణం ప్రతినిధి) వచ్చే ఎన్నికల్లో ఓటమిని చవిచూస్తామని భయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 27 యాక్ట్ చీకటి జీవోను రాత్రికి రాత్రే జారీ చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం(బత్యాల భవన్)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుడిషియల్ పవర్స్ లేకుండా 27 ఆక్ట్ ను మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ జీవో మొత్తం వైసిపి స్వలాభాల కోసమే చేశారని ఆరోపించారు. సాధారణంగా భూములు విషయంలో, అన్నదమ్ముల మధ్య గాని కుటుంబ సభ్యుల మధ్య గాని అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చునని తెలిపారు. కానీ ఈ 27 ఆక్ట్ జీవోలో కేవలం డిప్యూటీ తాసిల్దార్లకు ఫుల్ పవర్ స్ ఇచ్చి కోర్టుకు న్యాయవాదులు, బాధితులు అప్పిలేట్ చేసుకునే వీలు లేకుండా చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైనా వైసిపి కి ఎదురు చెప్పితే అటువంటి వారి భూములను ఏకంగా వేరే వాళ్ళ పేరుతో మార్పు చేసి బెదిరించేందుకు ఈ యాక్టును తీసుకొచ్చారని తెలిపారు. కావున వెంటనే ఈ 27 యాక్ట్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ ఎన్నికల అప్పుడు కూడా ఎలక్షన్ కమిషన్ కు పవర్ లేకుండా కేవలం పోలీసులకు పవర్ ఇచ్చి ఏకగ్రీవాలు చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో కూడా అదేవిధంగా చేసేందుకు జుడిషియల్ కు పవర్ లేకుండా చేసి ఈ యాక్టును తీసుకొచ్చారని విమర్శించారు. మీరు ఎన్ని జీవోలు తీసుకొచ్చి ఓటర్లను భయపెట్టిన వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఇలాంటి పిచ్చి జీవోలు అన్నింటిని మా నాయకుడు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి చెప్పి రద్దు చేయించి చెత్త బుట్టలో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ఉచిత పశు దాణాను పంపిణి..

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు డిశంబర్ 9(తరణం బ్యూరో )తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఉదారంగా ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. శనివారం తోటపల్లి గూడూరు మండలం అనంతపురం గ్రామంలో తుపాను కు దెబ్బతిన్న రొయ్యల కుంటలను పరిశీలించిన మంత్రి కాకాణి రైతులతో, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలు తుఫానుకు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, నష్టపోయిన వ్యవసాయ, ఉద్యానవన రైతులే కాకుండా రొయ్యల సాగు చేస్తున్న రైతులందరికీ నష్టపరిహారం అందజేస్తామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎన్ డి ఆర్ ఎఫ్ విధానాల మేరకు నష్టపరిహారం చెల్లిస్తుంటారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా విధానాలను కూడా సడలించి, నష్టపరిహార ధరలను పెంచి రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ వ్యత్యాసాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దెబ్బతిన్న పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో లెక్కించుటకు ఎన్యూమరేషన్ తొందర్లోనే ప్రారంభమవుతుందన్నారు. వరి నారుమడి దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీ తో మేలు రకం విత్తనాలు అందిస్తామన్నారు. ఇందుకోసం ఒరిస్సా రాష్ట్రం నుండి ఇప్పటికే 500 టన్నుల సేకరించామని, మరికొద్ది రోజుల్లో మరో 500 టన్నులు తెప్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆక్వా రంగంలో జరిగిన నష్టాన్ని అంచనాలు తయారుచేసి ఆక్వా రైతులను కూడా ఆదుకుంటామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సర్వేపల్లి నియోజవర్గంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించినందువల్ల, భారీగా విరుచుకుపడిన తుఫాన్ లో సైతం ప్రజలు ఇళ్లలోనే భద్రంగా ఉండగలిగారన్నారు. ఎవరినీ సహాయ పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన ఆవశ్యకత కలగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, స్థానిక అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కాకాణి పొదలకూరు మండలం కొత్త కంభాలపల్లి గ్రామంలో పాడి రైతులకు ఉచిత పశు దాణాను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ. మిచౌంగ్ తుఫాన్ లో ప్రాణ నష్టంతో పాటు పశునష్టం సైతం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వానికి మనుషుల ప్రాణాలతో పాటు పశువులు, గొర్రెలు వంటి మూగజీవాల ప్రాణాలు సైతం ముఖ్యమన్నారు. అందుకనే పశువులకు అవసరమైన వైద్య సహాయం అందించి, వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా చేపట్టామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పశు పోషణ మీద ఆధారపడి జీవించే పేదవారికి భారం కాకూడదనే ఉద్దేశంతో 60 మెట్రిక్ టన్నుల పశుదాణాను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే చేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

రాయచోటి డిసెంబర్ 09 తరణం ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే విదంగా ఈనెల 14వ తేదీన జరుగుతున్న మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు డిసెంబర్ 9 వ తేదిన కర్నూలు నగరంలో జరిగిన ఆటో డ్రైవర్స్ %ఒ% వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జిల్లాల సదస్సు లో సాంబశివ పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రంగం రాష్ట్ర వ్యాపితంగా పట్టణాలు, నగరాలు గ్రామ గ్రామాన విస్తరించిందని ఈ రంగంలో లక్షలాది మంది ఆటో కుటుంబాలు జీవిస్తున్నారని ఆటో రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్ల ఓట్లు దండుకుంటున్న పాలకులు ఆటో డ్రైవర్ల కుటుంబాల అభివృద్ధికీ ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. అన్నమయ్య జిల్లాలో




ఆటోలు కొనుగోలు చేయడానికి బ్యాంకుల ద్వారా షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని, పోలీసులు ఈ చలానాలు పేరుతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నడుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు

# ఘనంగా సోనియా జన్మదినం ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ఖానాపూర్ డిసెంబర్ 9(తరణం బ్యూరో) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్నంలోని తెలంగాణ చౌక్ లో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ అంటూ కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సోనియా కటౌట్ కు పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు సోనియా వల్లే తెలంగాణ సిద్ధించిందని పలువురు నేతలు ప్రసంగాల్లో మన్నారు గత పదిహేనులుగా దొరల ఒడిలో ఉన్న తెలంగాణకు విముక్తి కలిగిందని ప్రజారాజ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడంలో డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపాటి ఆధ్వర్యంలో ఈ ప్రాంత అభివృద్ధి సషశ్యామలంగా జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా పటాసులు పేల్చి స్వీట్లు తినిపించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు ఇందులో మండల పార్టీ డాక్టర్ శివ మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ కే గంగ నరసయ్య ఫ్లోర్ లీడర్ రజూరా సత్యం మాజీబి ఎంపీపీ ఉపాధ్యక్షులు తోట సత్యం అమానుల్ల ఖాన్ షబ్బీర్ భాష సలీం ఖాన్ శెట్టి శ్యామ్ రావు మజీద్ జంగిల్ శంకర్ ఎం ఏ వకిల్ జహీర్ ఖాన్ బీర్



నంది రామచందర్ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు




శేరిలింగంపల్లి, డిసెంబర్ 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం మానవ హక్కులు అనేవి రెండు రకాలు.జన్మతః లభించేవి, రాజ్యాంగ పరంగా లభించేవి. జీవించే హక్కు జన్మతః లభించేది. మిగతావన్నీ రాజ్యాంగ పరంగా లభించేవని ఆచార్య అఫ్రోజ్ ఆలం అన్నారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలో గల సఫారీ నగర్ లోని న్యూ బ్లూమ్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు అఫ్రోజ్ ఆలం విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ..రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అనేక సోషలిస్టు, ప్రజాస్వామ్య దేశాల ఆవిర్భావం జరిగింది. వివిధ దేశాల లోపల బయటా కూడా మానవ హక్కుల 'హననం' జరుగుతూనే ఉంది. శాస్త్ర, సాంకేతికంగాఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక యుగంలోనూ నిరంకుశ పాలకులు, ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది. ఈ విధమైన దురాగతాలను అరికట్టి మానవ హక్కుల సంరక్షణకు భారత స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ హన్స జీవరాజ్ మెహతాతో పాటు వివిధ దేశాల సైద్ధాంతిక భావజాలాలకు చెందిన మేధావులంతా కలిసి ఒక ప్రకటనను రూపొందించారు. ఈ ప్రకటనను ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబరు 10న ఆమోదించి ప్రతి సంవత్సరం డిసెంబరు పది నాడు ఒక అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని నిర్వహిస్తూ ఉన్నది. ఈ సంవత్సరం నినాదం 'అందరికి స్వేచ్ఛ, సమానత్వం న్యాయము' ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన భారతదేశంతో సహా పలు దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిస్తుంది. సమాజంలో కొంతమంది ఇంకా జాతి, కులము, మతము మొదలగు జాడ్యాలను పట్టుకొని వ్రేలాడుతున్నారు. పరువు హత్యలు, జాతివివక్ష హత్యలు, స్త్రీల పై అత్యాచార ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సమాజంలోని కొందరు ఉన్నత వర్గీయులు మిగతా వారికన్నా తాము ఎంతో అధికులమనే దురహంకారం, అభిజాత్యాలను కలిగి ఉండడం, ఆధిపత్య వాదాన్ని కలిగివుండి, బానిసత్వం, అస్పృశ్యత, జాతి, లింగ, మత, భాషాపరమైన అమానుషాలతో మానవ హక్కులు హరించుతూ ఉన్నారు. కొంతమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ఈ మానవ హక్కులు ఉద్భవించాయి అని అన్నారు. ఐక్యరాజ్యసమితి వారు 1965 లో రాజకీయ, ఆర్థిక, పౌర, సామాజిక, సాంస్కృతిక హక్కులను వర్గీకరించి అంతర్జాతీయ ఒడంబడికలను రూపొందించి అన్ని సభ్య దేశాలతో సంతకాలు చేయించి కాలానుగుణంగా హక్కుల సంరక్షణను కలిగిస్తుంది. కొన్ని నిర్దిష్ట వర్గాలకు ప్రత్యేక హక్కులకై, వివిధ ప్రాంతాల అభివృద్ధి హక్కుల కొరకై నిత్యము పర్యవేక్షించడానికి 'అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్' ను ఏర్పాటు చేసింది. హక్కులను ఉల్లంఘించే వారిపై తగు చర్యల నిమిత్తము 'ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు' ను ఏర్పాటు చేసి ఐక్యరాజ్యసమితి నిరంతరము మానవ హక్కుల పరిరక్షణకై పాటు పడుతుంది. భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణకై 1993 లో చట్టం చేసి దానిని ఆమోదించడం జరిగింది. 1993 అక్టోబరు 12 న మానవ హక్కుల కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కమీషన్ చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి గలిగిన సంస్థే అయినా రాజ్యాంగ బద్ధత లేదు. ఆ తరువాత 2006లో ఈ చట్టాన్ని సవరించి అనేక మార్పులు చేశారు. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమీషన్ బాధ్యత వహిస్తుంది. ఈ మానవ హక్కుల కమీషన్ ప్రధాన లక్ష్యాలు, జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఇతర కారణాలతో వివక్షత లేని జీవనం. చిత్రహింసలు, కరత్వము నుండి బయట పడటం. వెట్టి చాకిరీ, బానిసత్వము వంటి దురాచారాల నుండి రక్షణ, నిర్బంధము లేని జీవన విధానము. స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు. సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు. బలవంతపు పనుల నుండి విముక్తి. విద్యాహక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ. భావ ప్రకటన, స్వాతంత్ర్యపు హక్కు.ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు. ఇటువంటి వాటిని ఎవరైనా ఉల్లంఘించి ఇబ్బందులకు గురి చేసినప్పుడు బాధితులు ప్రత్యేక కోర్టులు, మానవ హక్కుల కమీషన్లను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని నియమ నిబంధనలు, మానవ హక్కుల పరిరక్షణకు దోహద పడతాయని తెలిపారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినపుడు పౌర సమాజం చైతన్య వంతమై మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, శివరామకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఆలయ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న వైసీపీ నాయకులు

## వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు
## బోయినపల్లి గ్రామస్తులు బత్యాలకు ఫిర్యాదు

రాజంపేట. డిసెంబర్. 9 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం బోయనపల్లె గ్రామంలో శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయ నిర్వహణ కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే అండదండలతో కొందరు వైసీపీ నాయకులు ఆక్రమిస్తుండగా సమస్యను పరిష్కరించి గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఆ స్థలాన్ని కేటాయించాల్సిన అధికారులు కూడా ఎమ్మెల్యే ఒత్తిడిలకు భయపడి ఆలయ భూములు ఆక్రమిస్తున్న వైసిపి నాయకులకే వత్తాసు పలుకుతున్నారని బోయినపల్లి గ్రామస్తులు మూకుమ్మడిగా శనివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడుకి ఫిర్యాదు చేశారు.అనంతరం బత్యాల చంగల్ రాయుడు ని బోయినపల్లి గ్రామానికి ఆహ్వానించి వైసిపి నాయకులు ఆక్రమిస్తున్న ఆలయ భూమిని చూపించారు. గత 40 సంవత్సరాల క్రితం బోయినపల్లి గ్రామం లేఅవుట్ ఏర్పాటు చేస్తున్న సమయంలో దేవాలయం కోసం గ్రామ పెద్దలు కొన్ని ప్లాట్స్ ను ఖాళీగా ఉంచడం జరిగిందన్నారు.ఇప్పుడు గ్రామ పెద్దలు, ప్రజలు సదరు స్థలంలో ఆలయ దీప ధూప నైవేద్యాలు కోసం ఒక ప్రత్యేక గదిని నిర్మాణం చేపడతూ ఉంటే నిర్మాణం ఆపేయాలని రెవెన్యూ సిబ్బంది అడ్డు తగులుతున్నారని బత్యాల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు.గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే గ్రామ ప్రజలు కలెక్టర్,ఆర్డీఓ,తాహసిల్దార్ కు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే అధికారి లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు మా కుల



దేవస్థానం నిర్వహణ కోసం కట్టడం నిర్మిస్తా ఉంటే అధికారులు అడ్డుకోవడం ఎంత వరకు సబబు అని వేదన వ్యక్తం చేశారు.తక్షణం ఈ విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ స్థలాన్ని దేవాలయానికి చెందే విదంగా చర్యలు చేపట్టాలని బత్యాలకు విన్నవించారు. ఇందుకు స్పందించిన బత్యాల తప్పకుండా ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని బోయినపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులు దినోత్సవ వారోత్సవాలలో పాల్గొన్న ఆడారి కుమార స్వామి

(అనకాపల్లి.డిసెంబర్09, తరణం ప్రతినిధి)వికలాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వివేకానంద నగర్ లో శనివారం జరిగిన సమావేశానికి అతిథిగా విచ్చేసిన సామాజిక ఉద్యమకారులు పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత ఆడారి కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ రాజకీయ సామాజిక ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సహించేలా ఈ దినోత్సవం వికలాంగుల అన్ని హక్కులు పొందేలా 1992లో ఈ దినోత్సవ కార్యక్రమాలు మొదలై 1998 నుండి వికలాంగులకు సంబంధించిన అన్ని అంశాలలో అన్ని దేశాల్లో ఈ దినోత్సవం జరుపుకుంటున్నాయి,వికలాంగులు తమ హక్కులు కాపాడుకొనుటకు పార్లమెంట్ సభ్యులుగా శాసనసభ్యులుగా పోటీ చేయుటకు రాష్ట్ర స్థాయిలో నాలుగు స్థానాలు (ఎమ్మెల్యే)జాతీయస్థాయిలో రెండు స్థానాలను (ఎంపీ) కేటాయించాలని ఈ సందర్భంగా సమావేశంలో ఒక తీర్మానం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 15 మంది వికలాంగులకు ఆడారి కుమారస్వామి సొంత నిధుల నుంచి భోజన ఏర్పాట్లు చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో బ్రైట్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు కాళ్ల శివశంకర్ మాట్లాడుతూ వికలాంగులకు తగినన్న సహకారం కోసం అందిస్తే సహకారులు కన్నా మించిన ప్రతిభ కనబడుస్తారని తెలిపారు.కార్యదర్శి తాటిపూడి జయ శ్రీ మాట్లాడుతూ స్టీఫెన్ ఆకాంకి లూయిస్ బ్లేయర్ వంటి వారు వికలాంగుల అయినప్పటికీ తమ ప్రతిభను కనబరిచి



ఎంతోమంది వికలాంగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు కన్వీనర్ బివివి ప్రసాద్ టీవీ కరుణామయి,రమేష్ ఎస్.సుధ తదితర కమిటీ ప్రతినిధులు జాతీయ వికలాంగుల హక్కుల సమితి కార్యదర్శి భగడ నూక అప్పారావు వికలాంగులు, సామాజిక ఉద్యమకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దైవ సాక్షిగా ఖానాపూర్ ను అభివృద్ధి చేస్తా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్

## ప్రమాణ స్వీకారం



ఖానాపూర్ డిసెంబర్ 9(తరణం బ్యూరో) దైవ సాక్షిగా ఖానాపూర్ అభివృద్ధికి పాటుపడతానని అసెంబ్లీలో ప్రోటీన్ స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసి సమక్షంలో ఎమ్మెల్యేగా వేడమ బొజ్జపటేల్ ప్రమాణ స్వీకారం చేశారు మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో బొజ్జు పటేల్ అనే నేను శాసనసభ్యులుగా నీతీ నియమాలతో రాగద్వేషాలు లేకుండా భయాందోళనకు చోటు ఇవ్వకుండా దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు ప్రకటించారు బొజ్జు పటేల్ ప్రమాణ స్వీకారం పట్ల ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్, కడెం, జన్నారం ఇంద్రవెల్లి ,సిర్పూర్ ,ఉట్నూర్ పేంబి ,దస్తురాబాద్ అన్ని మండలాల్లో భాన సంచాలు కాల్చి స్విట్లు పంచుకొని కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు ఆనందం పంచుకున్నారు

# ఓపికతో ఉచితాన్ని మహిళలు వినియోగించుకోవాలి పార్టీ అధ్యక్షులు దయానంద్



ఖానాపూర్ డిసెంబర్ 9(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనీకని దయానంద్ మాట్లాడుతూ ఓపికతో ఎలాంటి అలజడులు లేకుండా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు మహిళలకు వెన్నుదండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని దీన్ని సమర్థవంతంగా వినియోగించుకొని ప్రతిపక్షాలకు ధీటుగా మహిళలు నిలవాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే సౌభాగ్యం అని ఆరు గ్యారెంటీ పథకాల్లో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఆరోగ్యశ్రీ 10 లక్షలు పెంపు 18 సంవత్సరాలు నిండిన యువతులకు ఆర్థిక పుష్టిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూనుకున్నారని అన్నారు బస్సు ప్రారంభించిన అనంతరం మహిళలని బస్సులో కూర్చోబెట్టి ఆర్టీసీ అధికారులను సన్మానించారు ఇందులో నాయకులు తోట సత్యం గంగ నరసయ్య మజీద్ అమానుల్లా షబ్బీర్ భాష సలీం ఖాన్ షేక్ హైమద్ జంగిల్ శంకర్ రాజేందర్ ఆనంద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రెండు పథకాలను నిర్మల్ జిల్లాలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



ఖానాపూర్ డిసెంబర్ 9(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం రెండు గ్యారెంటీల అమలు కార్యక్రమాన్ని శనివారం ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ఏరియా ఆసుపత్రి లో ప్రారంబించారు జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ , ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దన్ రాజ్, ఆర్టీసీ డిఎం , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి కలిసిన ధర్మాల వ్యాస్ శర్మ



కడప డిసెంబర్ 9 (తరణం విలేకరి)విశాఖపట్నం పర్యటన వచ్చిన కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వని వైష్ణవిని కలిసి స్టీల్ ప్లాంటు స్థితిగతులను వివరంచి వినతి పత్రం అందచేసిన ఏఐబిఎఫ్ రాష్ట్ర సమన్వయ కర్త ,వైస్సార్సీపీ నాయకుడు ధర్మాల వ్యాసశర్మ. స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం ఉన్న పరిస్థితి ,స్టీల్ ప్లాంట్ ప్రభుత్వం పరిధిలోనే కొనసాగించి,1030 రోజులకు పైగా నిరాహారదీక్ష లు సాగుతున్నా, కేంద్ర ప్రభుత్వం ఖచ్చితమైన హామీ ఇవాకుండా ఉండడంవాళ్లను,నిర్వాసితులు,కార్మికుల దుస్థితి దారుణంగా ఉందని,జీతాలు కూడా ఒకటవ తేదీ కి ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడటం , చాలా ఇబ్బందికరమైనపరిస్థితి అని మీరు వెంటనే ప్రధాని మోడీ దృష్టి కి తీసుకువచ్చి శాశ్వత పరిష్కారం వచ్చే విధంగా చెయ్యాలని కోరడం జరిగిందన్నారు

# పంచాయతీ ల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర.

### కేంద్ర ప్రభుత్వ పథకాలపైఅవగాహన.








మదనపల్లి డిసెంబర్ 8, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) :మదనపల్లి మండలం లో వికసిత్ భారత్సంకల్పయాత్ర శుక్ర, శనివారాల్లో వైయస్ఆర్ కాలనీ, మాలేపాడు, పెంచు పాడు బొమ్మన చెరువు గ్రామ పంచాయతీ లలో నిర్వహించడం జరిగినది. ఈ రథానికి వికసిత్ భారత్సంకల్పయాత్ర జిల్లా నోడల్అధికారి ధనలక్ష్మి , మండలపరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్ మరియు మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగత కమిటీ వారిచే ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ ఈశ్వరి , మరియు మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి ప్రపంచంలో నే అగ్రగామి దేశంగా నిలపాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని, ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న అందరూ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. తమ తమ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నది ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు వివరించారు. ఇదే క్రమంలో ఉజ్వల పథకం క్రింద గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన వారికి బహుమతులు అందచేశారు. పోషణ అభయన్ లో భాగం గా ఐసీడీఎస్ న్యూట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేశారు. వైద్య శాఖ చే మెడికల్ క్యాంపు, అయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. సతత్ కృషి ఆక్టివిటీ లో భాగం గా వ్యవసాయం లో డ్రోన్ పై విధానమును అందరూ రైతులకు చుపడం జరిగింది. మై భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషన్ లో భాగం గా గ్రామ వాలంటీర్స్ కు, యువత ను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. బిజెపి పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందని వివరించారు. ఆయా పథకాలను గురించి నేరుగా ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా సద్వినియోగం చేసుకునేలా చైతన్యపర్చు తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్, ఈఓఆర్డి వెంకటసుబ్బయ్య, బిజెపి జిల్లా కార్యదర్శులు ఆకుల కృష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఎ బి వి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజు ఎన్నిక



కడప, చిన్న చౌక్, డిసెంబరు - 09(తరణం విలేఖరి)-ఢిల్లీ (ఇంద్రప్రస్త) నగరంలో ఈ నెల 7,8,9,10 తేదీలలో జరుగుతున్న అఖిలభారతీయ విద్యార్థిపరిషత్ (ఎ బి వి పి) 69వ జాతీయమహాసభలలో భాగంగా 42వ రాష్ట్ర మహాసభలో కడపనగరానికి చెందిన మాణిక్ రాజును రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి గురుతర బాధ్యతఇచ్చిన రాష్ట్రశాఖకి, జిల్లాశాఖకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలుచేస్తూ విద్యార్థులయొక్క భవిష్యత్తుకోసం కృషిచేస్తానని అన్నారు. విశ్వవిద్యాలయ సమస్యలు పరిష్కరించే విధంగాకూడా కృషిచేస్తానని అన్నారు. హాస్టల్ సమస్యలపై విద్యార్థులతో కలిసి కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి బాధ్యత రావడంతో నగరంలోని కార్యకర్తలు చరణ్,పవన్,అశోక్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు





రాజంపేట. డిసెంబర్. 9 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని రాజంపేట మండలం లోని శేషమాంబా పురం పంచాయితీ బాలిరెడ్డి పల్లె లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట చేతికి వచ్చే సమయానికి ఏకధాటిగా కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంటితుడుపు చర్యలు కాకుండా నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరహారం చెల్లించాలని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు రైతులతో మాట్లాడుతూ రైతుల పక్షాన జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రెండు లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వం దెబ్బతిన్న పంట వివరాలను నమోదు చేసి పంటల భీమా పెట్టుబడి రాయితీ పరిహారాన్ని ఎస్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులుజి.నరసింహ రాజు,రాజేష్ వర్మ, పి శ్రీను, సుబ్రహ్మణ్యం రాజు,రవీంద్ర ,వెంకటరామ రాజు, సుబ్బలక్ష్మమ్మ,రామ చంద్రయ్య, శ్రీను,సుబ్బరామ రాజు,జి.నారాయణ, రాజంపేట జనసేన నాయకులు మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ఆకుల చలపతి, పివిఆర్ కుమార్, చిట్టే భాస్కర్, మౌలా తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మంగళ గౌరీ సమేత అమర లింగేశ్వరుని సన్నిధిలో ఇరుముళ్ళు



సిద్దవటం డిసెంబర్ 9(తరణం విలేఖరి) శివునికి ప్రీతికరమైన పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మాధవరం తదితరప్రాంతాలలో వున్న భక్తులు నెలరోజులపాటు నిష్టతో శివ మాలలు ధరించి పూజలు నిర్వహించారు కార్తీకమాసం ముగుస్తున్న సందర్భంగా శనివారం తెల్లవారుజామున సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలో వెలసి శ్రీ మంగళగిరి సమేత అమరలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఇరుముళ్ళు కట్టుకుని దీక్షను విరమించడానికి శ్రీశైలం బయలుదేరి వెళ్ళారు.

# మఠం బాలు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం





బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 9 (తరణం విలేఖరి) :మండల కేంద్రంలోని హరిహర నగర్ నందు 9 న శనివారం ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి పీఠం నందు సుమారు 250 మంది అయ్యప్ప మాల దీక్షా పరులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వాములకు, గ్రామస్తులతో కలిపి సుమారు 1500 మందికి అన్నదాన కార్యక్రమం మఠం బాలు భారత్ సైంటిఫిక్స్ ఐ మాక్స్ సైన్స్ హౌస్, ప్రొద్దుటూరు (చైర్మన్ ఆంధ్ర, తెలంగాణ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు మఠం బాలు తెలిపారు. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు తరచూ చేసే వారన్నారు. మధ్యాహ్నం అయ్యప్ప స్వామి భక్తులు, కళాశాలు చేతభూని అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వెంబడి పాతూరు, కొత్తూరు, మఠం పురవీధుల్లో కోలాటం, భజనలు, డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. గతంలో కూడ వీరు పాతూరు రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీ స్థాయిలో బియ్యం బస్తాలను అందజేసినట్లు వారు తెలిపారు. అన్ని దానాలలోకెల్ల అన్నదానము మిన్నగా భావిస్తామన్నారు. భారత్ సైంటిఫిక్ ఐ మాక్స్ ద్వారా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని ల్యాబ్ లకు కెమికల్స్ తన భారత్ సైంటిఫిక్ ఐ మాక్స్ అందజేస్తుందన్నారు.

# శ్రీరాములు మృతి నివాళి.

### దొమ్మలపాటి రమేష్.



మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం, రామసముద్రం మండలం, పూలకుంట్ల పల్లి నందు నివాసం ఉంటున్న సీనియర్ టిడిపి నాయకులు శ్రీరాములు మృతి చెందడం తో శనివారం అయన పార్థివదేహానికి పూలమాలవేసి మాజీ శాసనసభ్యులు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం...

### ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి.

### .మాజీ మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు డిసెంబర్ 9(తరణం బ్యూరో )రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ...ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాల్సిందేనని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 47,48,49.50 డివిజన్ల పరిధి టీడీపీ కార్యాలయంలో నారాయణ బీఎల్ఏలు, బూత్ కన్వీనర్లు, టీడీపీ శ్రేణులతో ఓటర్ల జాబితాపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుకు చివరి రోజు కావడంతో...వారికి నారాయణ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా జాబితాలో నూతన ఓటర్లను చేర్పించడం, సవరణలు, మార్పులపై టీడీపీ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ... టీడీపీ, జనసేన ఉమ్మడి కలయికతో... 2024లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాశ్రేయస్సు కోసం టీడీపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించాలని సూచించారు. ప్రజల ఆశీర్వదంతో రానున్న 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని డివిజన్ల పరిధిలో ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా దొంగ ఓటు అనేదే లేకుండా చేసేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పగడ్బంధీగా ఓటర్ల జాబితాపై సర్వే చేయాలని సూచించారు. అదే విధంగా నూతన ఓటర్ల చేరిక, చేర్పులు, మార్పుల గురించి ప్రజలతో చర్చించాలన్నారు. ఎవరికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా టీడీపీ పార్టీ అండగా ఉ ంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మారపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మహిళ నగర అధ్యక్షురాలు కపిరా రేవతి, డివిజన్ల ఇన్చార్జిలు, బీఎల్ఏలు, బూత్కన్వీనర్లు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో పాల్గొన్న ఎంపీ

### డా.బి వి సత్యవతి దంపతులు



(అనకాపల్లి.డిసెంబర్09, తరణం ప్రతినిధి) స్థానిక గవరపాలెం పీలా వారి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి మరియు డాక్టర్ కె విష్ణుమూర్తి దంపతులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎంపీ దంపతులను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బల్లమ్మ నాయుడు,కోశాధికారి భీమరశెట్టి లక్ష్మీనారాయణ,ఉ పాధ్యక్షులు మారిశెట్టి జగన్నాధ రావు,సహాయ కార్యదర్శి దాడి రామకృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల టీచర్లకు సేవా రత్నా పురస్కారాలు.

### నేడు విజయవాడ లో ప్రదానం.



మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అప్పలపట్ల ఫణీంద్ర స్వామి , పోతురాజు మోహన్ రావు, షేక్ ముబారక్ బాష లకు తెలుగు వెలుగు జాతీయ స్థాయి సంస్థ సేవా రత్న పురస్కారాలకు ఎంపిక చేసింది. ఆదివారం విజయవాడలోని బాలోత్సవ భవన్ లో వీరు సేవా రత్న పురస్కారాలను అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలను అభినందించారు.

# మిచౌంగ్ తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

## అన్నదాతకు నష్టాలు మిగిల్చిన పంటలు పరిశీలన. టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్.



మదనపల్లె డిసెంబర్ 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేకరి ) :బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి నిమ్మనపల్లి మండలం, రామాచార్లపల్లిలో నష్టపోయిన వరి పంటను పరిశీలించి రైతులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉర్లగడ్డకి ఉల్లిగడ్డకి తేడా తెలియక పోవడం శోచనీయ మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యవసాయం పైన అవగాహన లేదని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ముఖ్యమంత్రి కనీసం కాలు అడుసులో కూడా పెట్టలేదని కంటితుడుపు చర్యగా ప్రతిపక్ష నేత బాపట్లకు వస్తున్నాడు కాబట్టి ముఖ్యమంత్రిగా పరామర్శించక పోతే బాగుండదని మొక్కుబడి పర్యటన చేశాడని ఎద్దేవా చేశారు. తుఫాన్ ప్రభావంతో రాయలసీమలో వరి, ఉద్యాన పంటలైన టమోటో, అరటి కి పూర్తిగా నష్టం జరిగిందని, కోస్తా జిల్లాలలో మిరప, మినుము, పత్తి పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నా యన్నారు. గతంలో విశాఖలో హుద్ హుద్ తుఫాను వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి కేవలం వారం రోజుల్లో విద్యుత్, నీటి సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ముందుగానే తెలుసుకుని, అక్కడికి చేరుకున్నాడని ముందస్తు సహాయక చర్యలు చేపట్టాడని, అందువలన విశాఖ తొందరగా తుఫాన్ ప్రభావంతో గట్టెక్కిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోన్నందు వలన నష్టం ఎక్కువగా సంభవించిందన్నారు. గతంలో హెక్టారుకు రూ.20 వేలు నష్టపరిహారం ఇచ్చారని, ఇప్పుడు పంట ఖర్చులు ఎక్కువయ్యాయని, అయినా పంట నష్టపరిహారాన్ని రూ.15 వేలకు తగ్గించారని అది కూడా ఒక్క రైతుకు కూడా చెల్లించలేదని, వెంటనే నష్టపరిహారం చెల్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి, రాజన్న, రెడ్డప్ప, సుధాకర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రేమ ,శాంతి,సంతోషాలకు చిహ్నం క్రిస్మస్...

## రాయచోటి లో జరిగిన సెమీ క్రిష్టస్ వేడుకలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి డిసెంబర్ 09 తరణం ప్రతినిధి ప్రేమ ,శాంతి,సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ అని వైఎస్ఆర్ సిపి నాయకుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని మదనపల్లె రహదారి మార్గంలోని ఐ సిసి చర్చి గ్రౌండ్ లో రాయచోటి ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంఎల్ఏ చేత కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కీస్తు జననం మానవాళికి శుభకరమన్నారు.క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలన్నారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ మిథున్, తామూ కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు ను శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి నాయకుడు ఫయాజ్ అహమ్మద్ లు మాట్లాడుతూ రాయచోటిలో ఇంటపెద్ద ఎత్తున సెమీ క్రిస్మస్ వేడుకలు జరగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు విజయ్,డేవిడ్ చాయ్, ప్రభుదాస్, సునీల్,వర్మ,రాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి...

## వీరభద్ర స్వామి ఆలయ పశ్చిమ రాజగోపుర కుంభాభిషేక, సాలహార మహోత్సవ పూజల్లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి డిసెంబర్ 09 తరణం ప్రతినిధి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.రాయచోటి లోని వీరభద్ర స్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం, సాలహారం ల నిర్మాణాలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రూ 1.58 కోట్ల నిధులు మంజూరై పనులు కూడా పూర్తి కావడంతో శుక్రవారం నుండి పశ్చిమ రాజగోపుర కుంభాభిషేక, సాలహార మహోత్సవ పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన ఎంఎల్ఏ కు ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఈఓ రమణా రెడ్డి ల ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. భద్ర కాళీ సమేత వీర భద్రుని, అమ్మవారిని శ్రీకాంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలలో పాల్గొన్నారు. ఎంఎల్ఏ కు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, కమిటీ సభ్యులు రత్న శేఖర్ రెడ్డి,సంబేపల్లె నాయకులు వివి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# డీఎస్పీ కార్యాలయం ఎర్రబల్లికి తరలింపు

## డిఎస్పి చైతన్య



రాజంపేట. డిసెంబర్. 9 (తరణం ప్రతినిధి) రాజంపేట ఆర్ఎస్ రోడ్డులోని డి.ఎస్.పి కార్యాలయాన్ని రాజంపేట మండలం బోయినపల్లి సమీపంలోని ఎర్రబెల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆర్టీవో కార్యాలయం వెనుక వైపున గల హార్టికల్చర్ ఆఫీస్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లోకి మార్చడం జరిగిందని డిఎస్పి వి ఎన్ కే చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాజంపేట సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ప్రజలు, మీడియా వారు సహకరించవలసిందిగా కోరారు.

# మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి...

## మెప్మా సి ఆర్ సి భవన ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి డిసెంబర్ 09 తరణం ప్రతినిధి మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని కొత్తపల్లె లోరూ 9 లక్షల మున్సిపల్ సాధారణ నిధులుతో నిర్మించిన మెప్మా సి ఆర్ సి భవన ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,కౌన్సిలర్లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లె ప్రాంతంలో గడప గడప కు మన ప్రభుత్వంలో పాల్గొన్నప్పుడు డ్వాక్రా మహిళల కోసం సభా భవనం కావాలని కోరడంతో మున్సిపల్ పాలక వర్గం సహకారంతో రూ 9 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో మెప్మా సిఆర్ సి భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్ తొంభై తొమ్మిది శాతానికి పైగా నెరవేర్చి మాట తప్పని నాయకుడిగా పేరొందారన్నారు.అదే చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయక మ్యానిఫెస్టో ను సైతం ఆన్ లైన్ లో లేకుండా చేసిన వ్యక్తి అన్నారు. ఇప్పుడేమో భవిష్యత్తు కు గ్యారంటీ అని,అవి చేస్తాం, ఇవి చేస్తామంటూ చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందుతున్నాయన్నారు. చేయూత , అమ్మఒడి, ఆసరా తదితర ఎన్నో పథకాలును అందిస్తున్నారన్నారు.కొత్తపల్లె ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.కొత్తపల్లె ప్రాంత అభివృద్ధి కి ప్రత్యేక దృష్టి సారించామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఇప్పటికే రూ 2 కోట్ల నిధులకు పైగా సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందని, మరో రూ 1 కోటి నిధులతో సిమెంట్ రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు.పాత మున్సిపల్ కార్యాలయ స్థలంలో 15 లక్షల మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ నిర్మిస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మహబూబ్ నగర్ లో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు.కొత్తపల్లె, మహబూబ్ నగర్ లలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.కొత్తపేట రామాపురం నందు డైట్ మున్సిపల్ పార్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొత్తపల్లె ప్రాంతంలో అబుకూలమైన స్థలాన్ని సేకరించి పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కరోనా సమయాలలో ప్రజలకు తోడుగా ఉన్నాం కరోనా సమయాలలో నియోజక వర్గ ప్రజలకు తోడుగా నిలిచామన్నారు. రూ 30 లక్షల సొంత డబ్బులతో ఆనందయ్య మందును ఇంటింటికీ పంపించామన్నారు.కోవిడ్ ఆసుపత్రులలో రోగులకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా వెళ్లి తెలుసుకున్న విషయాలను ఆయన గుర్తు చేశారు.క్ర సమయాలలో కొంతమంది ఇళ్లల్లో దాక్కున్నారని, ప్రజలు కష్టాలలో వున్నప్పుడు ఎవరైనా కానీ తోడుగా నిలవాలే కానీ, తప్పించుకుని తిరగకూడదన్నారుతమ హయాంలో పట్టణంలో రౌడీయిజం, గూండాయిజం లను లేకుండా చేసి ప్రశాంతంగా తీర్చిదిద్దుతున్నాం. తమ హయాంలో పట్టణంలో రౌడీయిజం, గూండాయిజం లు లేకుండా చేసి ప్రశాంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో పట్టణంలో వందపడకల ఆసుపత్రి, డైట్ మున్సిపల్ పార్క్, ఆర్ టిసి బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం , రైతు బజార్, నగర వనం, క్రికెట్ స్టేడియం, శిల్పారామం ,ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డి ఎస్ పి కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, టి టి డి కళ్యాణ మండపం తదితర అభివృద్ధి పనులను చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతున్నారన్నారు.వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పాటుతో రాయచోటి రూపురేఖలు మారాయన్నారు.జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయం తో పాటు 98 ప్రధాన జిల్లా కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయన్నారు. జాతీయ రహదారి మధ్యలో జాతీయ నాయకుల విగ్రహాలను కూడా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో ఏర్పాటయ్యాయన్నారు.కౌన్సిలర్ కొలిమి హారూన్ బాష మాట్లాడుతూ పట్టణంలో సుందరమైన రహదారుల నిర్మాణం జరుగుతోందని, ఠాణా నుంచి సుండుపల్లె మార్గంలోని ఆంజనేయ స్వామి ఆలయం వరకు నాలుగు వరుసల రహదారి, ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు, చిత్తూరు రోడ్ చెక్ పోస్టు నుంచి మదనపల్లె రహదారి మార్గంలోని రింగ్ రోడ్డు వరకు సుందరమైన రహదారి విస్తరణ, బంగ్లా, ఠాణా సర్కిల్స్ లలో ట్రాఫిక్ సిగ్నల్స్ తదితర ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.సీనియర్ నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్ మాట్లాడుతూ ముందు ఉన్న రాయచోటి కి ,ఇప్పుడున్న రాయచోటికి బేరీజు వేసుకుంటే ఎంత అభివృద్ధి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేశారో అర్థమవుతుందన్నారు.జగన్ పాలనలో అర్హతే ఆధారంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరో సారి వైఎస్ జగన్ ను సీఎం ను చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యాజ్ అహమ్మద్, అల్తాఫ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, భాస్కర్, నవరంగ్ నిస్సార్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ,జావీద్,అమీర్,మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి అయోధ్య పూజిత అక్షింతలు



ఒంటిమిట్ట డిసెంబర్ 09 తరణం విలేఖరి అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు ఒంటిమిట్ట మండలంలోని ప్రతి పంచాయతీకి, ప్రతి గ్రామానికి చేర్చాలని జన సంపర్క్ అభియాన్ జిల్లా సహా ప్రముఖులు వి.చిక్కన్న, మురళీమోహన్ రెడ్డి, మండల ప్రముఖ్ లు వేణుగోపాల రాజు, శివ రాజు లు అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండల కేంద్రంలో జన సంపర్క్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కుటుంబాలకు అక్షింతలు చేరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మురళి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, యానదయ్య, ప్రసాద్, సుబ్బారెడ్డి, శేషారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా - పాల్గొననున్న 15కి పైగా కంపెనీలు

## -నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సాయి సునీల్ కుమార్.

కడప , చిన్న చౌక్, డిసెంబరు -09-(తరణం విలేఖరి)-డి.ఆర్.డి.ఎ సీడప్ మరియు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంయుక్తఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సాయి సునీల్ కుమార్ ఒక ప్రకటనలోహతెలిపారు. కడపనగరంలోని స్మిత్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయందగ్గరగల నిహార్ మల్టీస్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. దాదాపు ఈ జాబ్ మేళాలో సుమారు 15 నుంచి 20 కంపెనీలు పాల్గొంటున్నాయని పదోతరగతి పాస్ అయిన వారినుండి డిగ్రీ సర్టిఫికేట్ కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్లను 9063082227,9347579617 సంప్రదించాలని హెఒకక్షటకటనలోకోరారు

# జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నాం..

**-జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి**
**-వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వ సభ్య సమావేశం**
**-వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పరిహారం ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలనే ఏకగ్రీవ తీర్మానం**






కడప, డిసెంబర్ 9 (తరణం బ్యూరో): అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ కృషి ఫలితంగా వైఎస్ఆర్ జిల్లా.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని.. చెప్పడానికి గర్విస్తున్నామని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, కమలాపురం, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఆర్టీసీ చైర్మన్ ఈ. మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళుతున్నామన్నారు. అంతేకాకుండా.. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతోందని, ఇంకనూ ఏవైనా పెండింగ్ ఉంటే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. అనంతరం.. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసిలు లేవనెత్తిన పలు అంశాలకు జేసీ విపులంగా వివరించారు. జిల్లా.అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు.పలువురు ఎంపిటిసిలు, జెడ్పిటిసీ సభ్యులు లేవనెత్తిన అనేక అంశాల పైన సుదీర్ఘంగా సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తోపాటు పలువురు సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలో కరువు మండలాలను ఎంపిక చేసే విషయంలో.. ఈ విధమైన ప్రమాణికాల ఆధారంగా.. సర్వే చేపట్టారో.. వివరించాలని కోరడంతో.. జిల్లా వ్యవసాయ శాఖాధికారి క్షుణ్ణంగా వివరించారు. కాజీపేట మండలంలో వ్యవసాయ విస్తారణాధికారులు, వ్యవసాయ సహాయకుల కొరత ఉందని... ఇతర మండలాల నుండి డిప్యుటేషన్ పై అయినా నియమించాలని కోరడంతో.. జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ.. జనవరి 5 వరకు అధికారులకు బిఎల్వోల విధుల్లో ఉన్నందున అంతవరకు ఎవరినీ కేటాయించలేమన్నారు. బి.కోడూరు మండలంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి... పీహెచ్సిల పరిధిలో నే స్టాఫ్ క్వారటర్స్ కట్టించాలని.. కోరడంతో.. 24 గంటలు అక్కడే నివాసం ఉండేలా చర్యలు తీసుకోగలిగితే.. ప్రపోజల్ పెడతామన్నారు.ఇంకా పలువురు జెడ్పిటీసిలు స్థానికంగా ఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.తీర్మానం..వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పూర్తి ఇన్సూరెన్స్ కవరేజీ ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని.. ప్రతిపాదిస్తూ సభాముఖంగా ఏకగ్రీవ తీర్మానాలు చేయడం జరిగిందని జెడ్పి చైర్మన్ సర్వ సభ్య సమావేశంలో పేర్కొన్నారు. సమావేశంలో అజెండాలో అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిస్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.గత జెడ్పి సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబందించిన అక్షన్ టేకన్ రిపోర్ట్ ను జెడ్పి చైర్మన్ సభాముఖంగా చదివి వినిపించారు.

# వచ్చేది టిడిపి ప్రభుత్వం



కడప ఇన్చార్జ్ మాధవి రెడ్డి కడప డిసెంబర్ 9 (తరణం విలేకరి) రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని టిడిపి కడప ఇంచార్జ్ మాధవరెడ్డి అన్నారు శనివారం కడప నగరంలోని 15 డివిజన్లో బహుజన నగర్ రోడ్డు ఒకటి నుండి బాబు జగజీవన్ రామ్ సాగర్ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు పథకముల గురించి ప్రజలకు తెలియజేయ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# 11న మెగా జాబ్ మేళా..

**-ప్లేస్ మెంట్ కల్పించనున్న 15 పైగా కంపెనీలు**

కడప , డిసెంబర్ 9 (తరణం బ్యూరో) : డి.ఆర్.డి.ఏ సీడప్ మరియు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సాయి సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలోహాతెలిపారు.కడప నగరంలోని స్మిత్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర ఉన్న నిహార్ మల్టీస్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. దాదాపు ఈ జాబ్ మేళాలో సుమారు 15 నుంచి 20 కంపెనీలు పాల్గొంటున్నాయి పదో తరగతి పాస్ కలిగిన యువత నుండి డిగ్రీ కలిగినయువతి యువకులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాళ్ళు కోరారు మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు : 9063082227, 9347579617 ద్వారా సంప్రదించాలని హాతెప్రకటనలోహాకోరారు.

# జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 3168 కేసులు పరిష్కారము

**-జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 3168 కేసులు పరిష్కారము**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి**




కడప డిసెంబర్ 9 (లీగల్ రిపోర్టర్) జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారిఆదేశానుసారంగాజిల్లాన్యాయసేవాధికార సంస్థ, కడప ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2023 డిసెంబర్ నెల 9 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ మని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు చేశామని ,కడప నందు 6, ప్రొద్దుటూరు నందు 3, రాజంపేట నందు 1, రాయచోటి నందు 3, బద్వేల్ నందు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, సిద్ధవటం, నందలూరు, రైల్వేకోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కక్షిదారులను కోరినారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జి.గీత , నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప , ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత , అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్ , ఎక్సైజ్ కోర్టు జడ్జ్ జె.హేమ స్రవంతి , ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.నందిని, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి , బార్ ప్రెసిడెంట్ శ్రీ రాఘవరెడ్డి న్యాయవాదులు, కక్షిదారులు, పత్రికా విలేకరులు మొదలగొను వారు పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా 3168 కేసులు పరిష్కరించబడినవి. మొత్తం:42273429/- కక్షిదారులకు చెల్లించడం జరిగినది.

జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రికా విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ ప్రధాన న్యాయమూర్తి , ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడపకృతజ్ఞతలు తెలియజేశారు.

# యస్.సి కార్పోరేషన్ ద్వారా మురుగునీటి శుద్ధి వాహనముల పంపిణీ

కడప - డిసెంబర్,9 (తరణం బ్యూరో) :-కడప జిల్లాలోని స్వచ్ఛత ఉద్యమి యోజన పథకములో భాగముగా కడప మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో పని చేయుచున్న సఫాయి కర్మచారులకు వారి జీవనోపాధి కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు యస్.సి కార్పోరేషన్, కడప జిల్లాకు స్వచ్ఛత ఉద్యమి యోజన పథకము ద్వారా రూ.2.53 కోట్ల విలువ చేయు 8 మురుగునీటి శుద్ధి వాహనములను మంజూరు చేయడము జరిగినది. మంజూరు చేసిన వాహనములను గౌరవ ఉప ముఖ్యమంత్రి,ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి వారి చేతుల మీదుగా ఈ రోజు అనగా శనివారం 9.12.2023 వ తేదీన కడప జిల్లా పరిషత్ ఆవరణలో పంపిణీ చేయడం జరిగినది. ఒక్కొక్క మురుగునీటి శుద్ధి వాహనము విలువ రూ.31.67 లక్షలు. అందులోప్రభుత్వము సబ్సీడీ - .15.06 3 లోను రూ.16.60 లక్షలను లబ్దిదారుడు వాయిదా రూపములో కార్యనిర్వాహక సంచాలకులు, యస్.సి కార్పోరేషన్, కడప జిల్లా వారికి కంతులు చెల్లించవలెను. మొత్తంగా లబ్దిదారుడు 72 వాయిదాలలో ఈ మొత్తమును చెల్లించవలెను.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ హెచి. వెంకట సుబ్బరావ్య, ఎస్సి కార్పొరేషన్



రాష్ట్ర డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు నగర డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్ షేక్ మగమ్మద్ షఫీ, నాయకులు జమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.డిసెంబర్09, తరణం ప్రతినిధి) ప్రజా దర్బార్ లో ఆర్థికసాయం కోసం వచ్చిన వారికి తన వంతు సొంత నిధులు కేటాయిస్తూ ప్రజా సేవకి కేరాఫ్ గా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి అండగా నిలుస్తున్నారు.30,31, 34,36,37,38వ వార్డులలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తన నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చే నిమిత్తం శనివారం నేరుగా ఇంటికి వెళ్ళి ఆర్థిక సహాయం అందజేశారు. 31వార్డులో దొడ్డి అప్పన్న, బల్లంకి శీను,30 వ వార్డులో గుర్రాల అప్పలరాజు,34 వార్డులో కంబాల నూకరాజు, 37వార్డులో పిరద సరపేంద్ర, 36 వార్డులో రంగిరీజు వీధికి చెందిన వంగలపూడి మహావీర్, దాసరి ఈశ్వరరావు,38వ వార్డుకు చెందిన వాడమోదుల సింహాద్రి,దౌల పిల్లి ఎల్లయ్య, వైసిపి కార్యకర్తకు కలిపి పదిమంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి చెరో రూ.5,000/- లు చొప్పున మొత్తం 50 వేల రూపాయలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వైయస్సార్ అందించిన ఆరోగ్యశ్రీని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు మరింత చేరువ చేశారన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నారని, అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా బెడ్రెస్ట్ తీసుకుంటున్న రోగులకు వైయస్సార్ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. విద్య వైద్యానికి పెద్దపీట వేసే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.అటువంటి మహానేతను గెలిపించుకునేందుకు దక్షిణ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు,ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.